క్లుప్తంగా

దువ్వాడను కలిసిన లింగాలవలస నాయకులు



దువ్వాడను సన్మానిస్తున్న నాయకులు

టెక్కలి: వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్‌ను లింగాలవలస పంచాయతీ పరిధి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా దువ్వాడను సన్మానించారు. రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామని వారంతా పేర్కొన్నారు. దువ్వాడను కలిసిన వారిలో ఆర్.లక్ష్మీనారాయణ, టి.శ్రీరాములు, టి.రమేష్, బి.లోకనాథం, ఆర్.శ్రీరామ్మూర్తి, ఆర్.శ్రీనివాసరావు, ఎ.శ్యామ్‌సుందర్, పి.శ్రీనివాసరావు, ఎన్.సింహాచలం, టి.ధర్మారావు, ఎస్.కృష్ణారావు, ఎల్.రుక్మంధ్రావు, మధుసూధన్, బి.ధర్మారావు ఉన్నారు.

నేడు కోటబొమ్మాళిలో ఆసరా సంబరాలు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహించనున్నారు. 38 పంచాయతీల పరిధిలోని డ్వాక్రా మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టెక్కలి వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఎస్.శ్రీరాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ హాజరవుతారన్నారు.

మందసలో కూడా..

మందస: మందసలో వైఎస్సార్ ఆసరా సంబరాలను సోమవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గన్న సూర్యారావు, సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు చెప్పారు. రాష్ట్రమంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొంటారన్నారు.

మిన్నారావుకు సేవారత్న పురస్కారం ప్రదానం

సోంపేట: సోంపేట హృదయం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కర్రి మిన్నారావుకు తాసబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత సేవారత్న పురస్కారం లభించింది. తలసేమియా పిల్లల కోసం సేవా కార్యక్రమాలు, రక్తదానం ద్వారా మిన్నారావు అందజేస్తున్న సేవలు గుర్తించి సేవారత్న పురస్కారం ఇవ్వడం జరిగింది. హృదయం ఫౌండేషన్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, తాసుబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకర్‌నాయుడు పాల్గొన్నారు.

సొండిపూడి ఉప సర్పంచ్ మృతి

మందస: మండలంలోని సొండిపూడి పంచాయతీ ఉప సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇరుగోటి కూర్మారావు (60) మరణించారు. ఇదే పంచాయతీలోని గోవిందపురం గ్రామానికి చెందిన కూర్మారావు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం సాయంత్రం కన్నుమూశారు. ఈయనకు భార్య తులసమ్మ, కుమారుడు జయరాం, కుమార్తె అరుణ ఉన్నారు. కూర్మారావు మృతిపై పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



సయ్యద్‌సుల్తానాని ఓదార్చుతున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు, జిల్లా వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సుల్తాన కుటుంబ సభ్యులను జెడ్పీచైర్‌పర్సన్ పిరియా విజయ ఆదివారం పరామర్శించారు. కోఆప్షన్ సభ్యురాలు, స్థానిక సీబీఎస్‌సీ జ్ఞానభారతి పాఠశాల సెక్రటరీ జోహార్‌ఖాన్‌ల ఏకైక కుమారుడు ప్రేమ్‌సర్తాజ్‌ఖాన్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందారు. దీంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. సచివాలయాల కన్వీనర్ సాలిన ఢిల్లి, స్థానిక నాయకులు ఉన్నారు.

చలో విజయవాడ కరపత్రాల ఆవిష్కరణ

కాశీబుగ్గ: బహుజన టీచర్స్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా సమావేశం పలాసలోని రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీసులో జిల్లా అధ్యక్షుడు పేరేటి రామారావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఫిబ్రవరి ఐదో తేదీన నిర్వహించనున్న విజయవాడ కార్యక్రమానికి సబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం బీటీఏ పలాస నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర సబ్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ నగిరి మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు తాతారావు వ్యవహరించారు. అధ్యక్షులుగా తుంగాన జోగారావు, ప్రధాన కార్యదర్శిగా కురమాన కేశవరావు, గౌరవ అధ్యక్షుడుగా బంగారి షణ్ముఖరావు, కోశాధికారిగా బోనెల ఇంద్రతనయలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి పడాల ప్రతాప్‌కుమార్, కోశాధికారి బోకర దుర్యోధన, సోంపేట మండల అధ్యక్షులు బి ఈశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో.. మహిళలే మహారాణులు

- త్వరలో వైఎస్సార్ చేయూత నిధులు
- ఆసరా సంబరాల్లో మంత్రి సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

పలాస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలే మహారాణులని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చెప్పారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మండల పరిధిలోని డ్వాక్రా సంఘాల మహిళలతో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలను ఆదివారం నిర్వహించారు. పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా ఆసరా డబ్బులను నేరుగా అక్కా చెల్లమ్మల ఖాతాలకు వేశారన్నారు. మరో పది రోజుల్లో వైఎస్సార్ చేయూత నిధులను కూడా వేస్తారని వెల్లడించారు. సీఎం జగన్ చెప్పినవన్నీ అమలు చేశారని వివరించారు. గతంలో చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి మోసం చేయగా.. జగనన్న మాత్రం ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను అమలు చేశారన్నారు. పలాస నియోజకవర్గంలో గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నాలుగున్నరేళ్లలో ఎంతో జరిగిందని చెప్పారు. ఉద్దానం ప్రజల కోసం రూ.700 కోట్లతో మంచి నీటి పథకం, కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బ్రాహ్మణతర్లాలో జూనియర్ కళాశాల, అనేక గ్రామాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, నాలుగు లేన్ల తారు రోడ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలన్నీ అమలు కావాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అందుకు సిద్ధమేనా అని ప్రశ్నించగా సిద్ధమే అంటూ కరతాళ ధ్వనులతో మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, వ్యవసాయ సలహామండలి కమిటీ అధ్యక్షుడు గొర్లె వేణు, జేఏసీ కన్వీనరు దువ్వాడ రవి, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, ఎం.ఎన్.మూర్తి, బి.దుర్యోధన, ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, ఏపీఎం బి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



పలాస సభలో పాల్గొన్న డ్వాక్రా సంఘాల మహిళలు

మహిళలను వంచించిన చంద్రబాబు : మంత్రి సీదిరి



కాశీబుగ్గ రూ.7.46 కోట్ల చెక్‌ను అందజేస్తున్న మంత్రి అప్పలరాజు, పీడీ కిరణ్‌కుమార్

కాశీబుగ్గ: ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు పనిచేశానని చెప్పుకునే చంద్రబాబు అక్కచెల్లెమ్మలకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేశారా అని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మహిళలను వంచించారన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో జరిగిన ఆసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన చంద్రబాబు..ఆ తరువాత రాష్ట్రం విడిపోవడంతో చేయలేనని చేతులెత్తేశారన్నారు. మహిళలు ఆయన్ని నమ్మేస్థితిలో లేరన్నారు. 2019 నాటికి ఉన్న రుణాలను దశలవారిగా మాఫీ చేస్తానని సీఎం జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారన్నారు. మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నిరంగాల్లో లబ్ధిపొందారన్నారు. అందుకే భీమిలి నియోజకవర్గంలో శనివారం జరిగిన సిద్ధం సభకు మహిళలు భారీగా తరలివచ్చి జనసంద్రంగా మార్చారన్నారు. పిల్లల నుంచి వృద్ధుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు హయాంలో ఏఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరలేదన్నారు. పేదల కోసం ప్రభుత్వం ఇళ్లను ఇస్తే టీడీపీ నాయకులు కేసులు వేసి వారికి అన్యాయం చేసిందన్నారు. పలాసలో తాతకు 30 ఏళ్లు, తండ్రికి 30 ఏళ్లు పల్లకి మోశారని.. ఇప్పుడు నాకు పల్లకి మోయండని ఎర్రగడ్డ శిరీషా వస్తోందని మంత్రి సీదిరి ఎద్దేవా చేశారు. ఏనాడైనా ఈ ప్రాంతానికి టీడీపీ నాయకులు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. డిగ్రీ కళాశాల నుంచి రోడ్డు విస్తరణ, కిడ్నీ పరిశోధన కేంద్రం, వాటర్ గ్రిడ్, ఫ్లైఓవర్, ఇంటింటికీ మంచినీటి సరఫరా వంటి పథకాలు తమ హయాంలోనే జరిగాయని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో నాలుగు విడతల్లో ఎనిమిది వేల మందికిపైగా సభ్యులకు రూ.29 కోట్లకుపైగా రుణాలు మంజూరైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రిని మెప్మా పీడీ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్‌లు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వార్డు కౌన్సిలర్ బెల్లా శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, మెప్మా డీసీఎంఎం బోర భాస్కరరావు, సీఎంఎం పిన్నింటి మోహనరెడ్డి, నాయకులు బడగల బల్లయ్యానాయుడు, గుజ్జు జోగారావు, బోర చంద్రకళ, ఎస్.సింహాచలం, బల్ల శ్రీనివాస్, సుజాత పండా, గౌరీ త్యాడి, పోతనపల్లి ఉమా, అంబటి ఆనందరావు ఉన్నారు.



కాశీబుగ్గ: ఆసరా సంబరాలకు హాజరైన అక్కచెల్లెమ్మలు

అక్కచెల్లెమ్మకు సీఎం జగన్ ఆసరా

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కంచిలి: డ్వాక్రా సంఘాలకు చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, పేరాడ తిలక్, పిరియా సాయిరాజ్

కంచిలి: వైఎస్సార్ ఆసరా పథకంతో సున్నా వడ్డీని చెల్లించి డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వాంతన చేకూర్చారని జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. మహిళలంతా సీఎం జగన్‌ను గుర్తించుకోవాలన్నారు. కంచిలిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత పాలకులు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. అక్టోబర్ 2016 నుంచి సున్నా వడ్డీ పథకాన్ని సైతం రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7.98 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 79.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ నాలుగు వాయిదాల్లో అదే అక్కచెల్లెమ్మలకు 2019 నాటికి ఎస్‌ఎల్‌బీసీ తుది జాబితా ప్రకారం ఉన్న రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే ఇస్తామని జగనన్న మేనిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో నిధులు జమ చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. విశ్వసనీయతకు మారుపేరు జగనన్న ప్రభుత్వమన్నారు. స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీని నేరవేర్చుకున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ.. అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను తూచా తప్పకుండా సీఎం జగన్ నిలబెట్టుకున్నారన్నారు. మండలంలోని 1278 డ్వాక్రా సంఘాల్లోని 14,410 మంది సభ్యులకు నాలుగో విడత మంజూరైన వైఎస్సార్ ఆసరా సున్నావడ్డీ రూ. 9,26,44,489 విలువైన చెక్కును ఆయా సంఘాలకు అందజేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, స్థానిక ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయ రావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, ఏరియా కో–ఆర్డినేటర్ మోహనరావు, వైఎస్సార్‌కేపీ ఏపీఎం పి.ఉమారాణి పాల్గొన్నారు.



కంచిలి: హాజరైన డ్వాక్రా సంఘాల మహిళలు

అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు



నందిగాం: మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న పేరాడ తిలక్



నందిగాం: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్

నందిగాం: మహిళా సాధికారతే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రత్యేక కానుకే వైఎస్సార్ ఆసరా అని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. నందిగాంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో నాలుగో విడత ఆసరా సంబరాల్లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల పక్షపాతి అయిన సీఎం జగన్ నందిగాం మండలంలోని 1267 స్వయం సహాయక సంఘాలకు చెందిన 13,372 మంది సభ్యులకు సుమారు రూ. 10.72 కోట్లు వారి ఖాతాల్లోకి వేశారన్నారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మోసం చేస్తే జగనన్న చెప్పిన ప్రకారం నాలుగు విడతల్లో సంఘాల రుణాలన్నీ తీర్చారన్నారు గతంలో ఎప్పుడు లేనంత ఆర్థిక సాయం చేస్తున్న జగనన్నను మరోసారి గెలుపించుకోవడానికి మహిళలంతా సిద్ధం కావాలని కోరారు. టీడీపీ నాయకుల హామీలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలంతా గిరగిర తిరుగుతుంది ఫ్యాన్ పాటకు చేసిన డాన్స్‌లు హైలెట్‌గా నిలిచింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, నాయకులు యర్ర చక్రవర్తి, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాస్, అంబోడి విష్ణు, మదపాల తిరుపతిరావు, తమిరె దేవేంద్ర,చిన్ని జోగారావు,మదపాల సంజీవరావు, సైలాడ లావన్న, బోరుభద్ర సోమేశ్వరరావు, బొంగి మోహనరావు, మాదిన గోపాలక్రిష్ణ, వెలుగు ఏసీ శ్రీరాములు, ఏపీఎం నీలవేణి పాల్గొన్నారు.



నందిగాం: భారీగా పాల్గొన్న మహిళలు

వెనుకబడిన కులాల అభ్యున్నతికి పెద్దపీట

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ విజయ

సోంపేట: వెనుకబడిన కులాల అభ్యున్నతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ అన్నారు. సోంపేట పట్టణంలో పొందర, గుడియా కుల సంఘాల నూతన భవనాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో పొందర కులాన్ని బీసీల్లో చేర్చారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతోపాటు అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ నిమ్మన దాస్, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పొందర కార్పొరేషన్ డైరెక్టర్ సంతోషి, పార్టీ నాయకులు మల్లా వెంకటరమణ, తోట ఢిల్లీరావు, భీమారావు, పొందర, గుడియా కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

'గిరిజనోద్యమ ప్రతిబింబం' పుస్కకావిష్కరణ

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజా సంఘ నాయకుడిగా, ప్రజా సమస్యల కోసం 70 ఏళ్ల కాలం పాటు అలుపు ఎరగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్ బమ్మిడి శ్రీరాముల జీవితం యువతకు అదర్శమని ప్రముఖ న్యాయవాది కొండూరు వీరయ్య అన్నారు. శ్రీరాములు జీవిత విశేషాలు అధారంగా ప్రచురించిన 'గిరిజనోద్యమ ప్రతిబింబం'పుస్తకాన్ని నగరంపల్లి గ్రామంలో ఆదివారం అవిష్కరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బమ్మిడి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ దువ్వాడ వెంకటకుమార్ చౌదరి ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్



మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

సోంపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. సోంపేట మేజర్ పంచాయతీలోని ఓ కల్యాణ మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పాడుగు కామేష్, నాయకులు కొంచాడ నెహ్రూ, బాలరాజు ఉన్నారు.

30 నుంచి తేలుకుంచిలో సుదర్శన యజ్ఞం

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి గ్రామంలో ఈ నెల 30, 31 తేదీల్లో సుదర్శన యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. 30న సుదర్శన హవనం ప్రారంభం, పూర్ణాహుతి, లక్ష్మీ కుంకుమార్చన, విష్ణు సహస్రనామ పారాయణం, 31న సమాశ్రయణ దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందన్నారు.